# ప్రభువు వెలిగించిన సాక్షి దీపాలు







సేకరణ : సిస్టర్ గ్రేస్ విజయ టి.యస్

162721677

## శుభాశిస్సులు



క్రీస్తు ప్రభుని కృప దీవెన చదువరులందరిపై సదా నిలిచియుండాలని సవినయంగా దేవునిని ప్రార్థిస్తున్నాను. గత పుస్తకాల ప్రచురణలో ఎందరో ఆధ్యాత్మికంగా మేలు పొందిన రీతిని బట్టి మరికొన్ని పుస్తకాలు వ్రాయుటకు ప్రభువు ఇచ్చిన దివ్యమైన సదావకాశమును బట్టి దేవునిని స్తుతిస్తున్నాను. రెండు సాక్ష్యాల పుస్తకాలు ఆత్మీయ సత్యాల సేకరణలో బంగారు పరిగె ధ్యానాలు 55 పుస్తకాలు ప్రచురించగలుగు ధన్యతకై క్రీస్తు పాదాలను నమస్కరిస్తూ స్తుతి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. 54వ పుస్తకములో విలువైన భక్తు సాక్ష్యములు వివిధ ప్రాంతాలలో క్రీస్తు అనుచరుల గాధలు యూటూబ్ ద్వారా ఈమేయిల్ ద్వారా వెబ్‌సైట్ ద్వారా అనువాదాల ద్వారా సేకరించిన సాక్ష్యాలు అనేకుల విశ్వాసుల జీవితాలను ప్రభావితం చేయగా ఆయా వ్యక్తుల అనుభవాలన్ని ఒకే చోట కేంద్రీకరిస్తూ వివిధ నమ్మకాలతో జీవిస్తూ విచిత్ర, విభిన్న పరిస్థితులలో సహ విశ్వాసుల హెచ్చరిక లందుకొని నూతన జీవితాలు క్రీస్తు రక్తంలో కడుగబడి దర్శనాలు పొంది క్రీస్తు స్వరం వింటూ వాక్యం ద్వారా ఆధ్యాత్మికంగా బలపడుతూ గొప్ప ఆత్మల జాలరులుగా క్రీస్తుకు నమ్మకమైన సాక్షులుగా ఉండుటను బట్టి క్రీస్తుకు కృతజ్ఞతలు చెల్లిస్తూ వారిని అభినందిస్తున్నాను. వీరంతా సత్యం కొరకు ప్రతికూలపరిస్థితులను అధిగమిస్తూ వారి స్వంత కుటుంబీకులకు, సమాజానికి ఆశీర్వాదకరంగా మలచుకొన్ని వీరి సాక్ష్యలన్ని అభినందనీయాలు.

యెహోవా దేవుడు కాగల జనులు ధన్యులు. ఈ 54వ పుస్తకంలో సాక్ష్యాలన్ని అనేకులను విశ్వాసంలో నడిపించి వారి విశ్వాసపునాదులను పఠిష్టపరచుటకు నిరీక్షణతో నిత్య జీవపు దిశగా నడుచుటకు గొప్ప అవకాశాల నిస్తుందని నా ఆశ. ఈ పుస్తకము ముద్రించుటకు అనేకుల కృషి ఫలితము. కావునా ప్రతి వ్యక్తికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేయుచున్నాను. నా యీ పరిచర్యలో లీనమై దేవునిని సదా ఘనపర్చు రీతిని బట్టి దేవుని పాదాలకు నమస్కరిస్తూ

సదా మీసేవలో
సోదరి గ్రేస్ విజయ



**LOVING MEMORY OF**
**DR. SUNDARA RAO TSAPPIDI**
**(1936-2020)**



**MY BELOVED SON**
**DR. DAVID RAVI KUMAR**
**(1969-2010)**



**UECF WOMEN**



**UECF silver jublee greetings**



**Penuel prayer members**



**Tharlupadu high school**



**Ravi memorial church**




**Meeting at Mylavaram**



**Sri AMDK garu & Rev Judson garu**



**Gosaveedu church**




**Newjersey Maaprayercellmembers**

# FAMILY ROOM



***Dr. Sunder Rao & Grace Vijaya***



***Mr. Ganta john garu and santhoshamma***



***Dr. Hemanth and Dr. Beaula's***



***Dr. Samuel Dr. Leslie***



***Ravi & Kavitha's family***



Dr. sundara rao garu.
Sister Mrs bharathy son dr Daniel



Dr sundararao Garu sistermrs
hemalathagaru andmr rajugaru



Dr. sundararao Garu sistermrs
Virginia and mr Prasad



relatives group photo



Vasantha peddamma Prabhakar uncle Ammamma

# విషయసూచిక

ముందు మాట iii

ఉపోద్ఘాతము viii

విషయసూచిక x

**స్వీయ సాక్ష్యాలు:**

**1.** సామాన్య క్రైస్తవ కుటుంబంలో జన్మించినా తండ్రి నామకార్థచర్చిలో ఏవాంజలిస్టుగా పని చేయగా సేవలో కష్టాలు తప్పించుకొని సేవ నిరాకరించగా వ్యాధి వల్ల పశ్చాత్తాపంతో సేవకై నిర్ణయించుకొని బైబిలు కోర్సు చదివి ఇంటింటి సువార్త సేవలో చేరి గ్రామాలలో సేవ చేసి మిషనరీ గీతాలు వ్రాసి దేవుని కృపవల్ల గొప్ప గుర్తింపు అభినందనలు పొందాను. – డా. గంటా రాజ రత్నం గారు, ఏలూరు.

**2.** సనాతన హిందు కుటుంబంలో జన్మించి విగ్రహపూజలో లీనమై శ్లోకాలు నేర్చుకొని పూజలు చేసిన నన్ను క్రీస్తు ప్రేమతో రక్షించి ఆత్మల జాలరిగా మార్చారు నేడు సంఘ కాపరిగా క్రీస్తును సేవిస్తున్నాను. – పాస్టరు జెకర్యా గారు, విజయవాడ.

**3.** సరియైన విద్యలేని వాడినైనా సత్యాన్వేషణ ద్వారా క్రీస్తు రక్షకుడని తెలిసికొన్నాను. విదేశాలకు విజయవంతంగా నడిపించారు. నా విశ్వాస జీవితంలో స్వకీయుల హింసను సహనంతో ఓర్చుకొని నేను ఆత్మల జాలరిగా సేవిస్తున్నాను. – బ్రదర్ పాల్ గారు, ఒరిస్సా.

**4.** విగ్రహారాధన ఇష్టపడి జీవించిన నన్ను డాక్టరు కోర్సులో అనంతపూర్ స్నేహితుల సహవాసంలో క్రీస్తును కనుగొన్నాను. మాట్లాడే దేవుడు నన్ను సాక్షిగా నడిపిస్తున్నారు. పాస్టరు రమ అఖిలేష్, అనంతపురం.

**5.** నామకార్థ క్రైస్తవునిగా జన్మించిననూ క్రీస్తు దర్శనమును యవ్వనంలో పొందాను. సేవాపిలుపు నందుకొని ఉత్తర భారత దేశంలో మిషనరీ సేవలో క్రీస్తును సేవిస్తున్నాను. బ్రదర్ విజయ్ అరోర మిషనరీ, కాకినాడ, హిమాచల్‌ప్రదేశ్, జోయస్ మినిస్ట్రీస్.

**6.** బాల్యము నుండి విగ్రహారాధన చేసాము. గ్రుడ్డివాడైన మేనమామ క్రైస్తవ విశ్వాసి ప్రార్థించగా రక్షణ అందుకొని నా తల్లిని రక్షించుకొనగా నేను క్రీస్తును వెంబడించాను.

7. అశాంతిలో నుండి రక్షించి, దీవించి శాంతిలోనికి క్రీస్తు నన్ను నడిపించారు – శ్రీమతి రాజ్యలక్ష్మీ, విజయవాడ.

8. ముళ్ళ నుండి సువాసన అను ఇంటర్వ్యూ ద్వారా నా జీవిత వివరాలు నా కుమార్తె అందించగా బాధలలో క్రీస్తు ఆదుకొన్నారు. ప్రభువు చేసిన అద్భుతము గొప్ప సేవకుని భార్యగా గణనీయ సేవచేయు ధన్యతనిచ్చి దీవించారు.– శ్రీమతి షీబా థామస్, రాజమండ్రి.

9. క్రీస్తును వ్యతిరేకించి అన్యురాలిగా జీవించి అహంకారిగా ఉన్న నన్ను క్రైస్తవ వివాహమైనా నన్ను ఆటంకం చేయలేదు గాని నా పెద్ద కుమార్తెకు చేతబడి వల్ల ప్రార్థన చేయగా ఆత్మ నింపుదల రక్షణతో క్రీస్తును వెంబడిస్తూ ఆత్మల జాలరిగా మారాను.– శ్రీమతి విజయలక్ష్మి, విశాఖపట్నం.

10. ప్రభువు అన్యుల కుటుంబం నుండి సేవకునిగా స్థిరపరిచారు ప్రేమ వివాహం చేసుకొని దురభ్యాసాలతో, అశాంతితో ఉండగా ఇద్దరం మరణించాలనుకున్నపుడు ప్రభువు స్వరం దైవజనుని ద్వారా విని క్రీస్తును నమ్మి ఆయనను సేవిస్తున్నాము. పాస్టరు అబ్రహాం గారు, చిలకలూరిపేట.

11. ప్రభువు సేవ కొరకు మంచి ఉద్యోగం వదలి సేవ చేస్తు ప్రార్థన ద్వారా నలుగురు బిడ్డలను పొంది పెద్ద చదువులు చదివిన అన్న ఉద్యోగం మాని సేవ చేస్తూ ఉండగా క్రీస్తు పిలుపు అందుకొని పరం చేరారు ఆయన సందేశాలలో నా అనుభవాలు తెలిపాను. – కీ.శే. సన్నీ సామేల్ సవరపు.

12. హిందూ మతాచారం నుండి చెడు సహవాసంతో నశించిన స్థితిలో నుండగా స్నేహితుని ద్వారా చర్చికి వెళ్లిదైవ వాక్యం విని రక్షింపబడ్డాను. క్రీస్తుకు సాక్షిగా జీవిస్తున్నా. పాస్టర్ సి. హెచ్.రాజవీరు, కరీం నగర్ జిల్లా.

13. ఆచారాలు పాటించు అన్య కుటుంబములో జీవిస్తూ క్రైస్తవులను ద్వేషించే నన్ను శ్రమల ద్వారా విశ్వాసుల సువార్త ద్వారా ప్రేమగల ప్రార్థనల ద్వారా నన్ను క్రీస్తు రక్షించారు. స్వంత కుమారుని రక్షణను ద్వేషించి బాధించిన నన్ను క్షమించిన క్రీస్తు గొప్ప రక్షకుడు. – శ్రీ శంకర రావు గారు.

14. తల్లి ప్రేమ లేని బాల్యంలో వివిధ బాధలు అనుభవించాను దేవుని కృప ద్వారా విద్యను పొంది స్నేహితుల పాటల ద్వారా క్రీస్తును నమ్మి క్యాన్సర్ భార్యతో వివాహం చేసుకొని సేవలో ముందుకు సాగాము దీవించి ఆరోగ్యమిచ్చారు. – లోవ కిషోర్ రచ్చా, కాజులూరు, కాకినాడ,



15. చిన్న గ్రామంలో పేద కుటుంబంలో పెద్ద సభ్యులున్న కుటుంబంలో హిందువుగా జన్మించాను. పౌరాణిక నాటకాల్లో పాటలు పాడేవాణ్ణి, రోగంతో ఉండగా క్రీస్తు దర్శించి రక్షించారు. నేను రాసిన పాటను 11 భాషలలో అనువదించుట దేవుని కృపగా స్తుతిస్తున్నాను. – మల్లెల కృపారావు గారు, బాపట్ల.

16. భక్తి గల తల్లి పెంపకంలో పెరిగాను. గాని యవ్వన కాలంలో స్నేహం వల్ల మార్గం తప్పిపోయిన నేను తల్లి ఉత్తరాల ద్వారా నన్ను సరిచేయగా కుష్టు రోగుల సేవలో ఆనందించే ధన్యతనిచ్చారు. భార్య అనారోగ్యంలో ఉండగా నా కృప చాలును క్రీస్తును ప్రేమించి అద్భుతమైన కీర్తనలు రాయించారు. – శ్యామ్ జే. వేదాల గారు, నర్సాపురం.

17. ఆరాధన మా జీవితాల్లో అధిక ప్రాధాన్యత గలదిగా ప్రభువు మాకు నేర్పించారు. సామాన్య కుటుంబంలో జన్మించాను, అవమానాల మధ్య అపజయాల మధ్య నా ప్రార్థన ద్వారా విలువైన 200 పాటలు రాసే తలాంతునిచ్చారు, నేడు ఘనమైన సేవలో నిలిపారు. – బ్రదర్ అగస్టీన్ గారు, రాజమండ్రి.

18. క్రీస్తు ఎవరో తెలియని హిందూ కుటుంబంలో జన్మించాను. మా తల్లికి క్రీస్తు సువార్త బోధించారు. క్రీస్తును రక్షకునిగా స్వీకరించగా మా కుటుంబంలో మేము మాత్రమే దేవుని నమ్మాము. ఆర్థిక స్థితి బాగాలేనపుడు మరణించాలనుకున్నాను ప్రభువు కలలో కనబడి రక్షించారు. సేవకు పిలిచారు.– బ్రదర్ మాత్యూ గారు,కృష్ణా జిల్లా.

19. హిందూ సంప్రదాయంలో జన్మించి దేవతలకు ఇష్టంగా పూజలు చేసేదాన్ని స్నేహితులు చూపిన క్రీస్తు ప్రేమ ద్వారా రక్షణ పొంది అమెరికా వెళ్ళు భాగ్యం వదిలి సేవకొరకు సమర్పించుకొని శ్రీకాంత్ గారితో సేవలో ముందుకు సాగిపోతున్నాను. – సిస్టర్ జీవిత శ్రీకాంత్, సిలువ ప్రేమ మినిస్ట్రి.

20. క్రీస్తు పేరును అసహ్యించుకొని అన్యుడుగా జీవించిన నేను క్రీస్తు ప్రేమ వల్ల విశ్వాసుల ప్రార్థన స్థిరతపొంది దేవుని స్వరం విని సేవచేయు ధన్యత నిచ్చారు. బ్రదర్ షడక్ గారు, మాచర్ల సియోను మందిరం.

21. పుట్టుకతోనే అంధుడనయ్యాను, హిందు సంప్రదాయ కుటుంబంలో జన్మించాను. మిషనరీ స్కూలులో చదివిన రోజుల్లో పాటలు నేర్చుకున్నాను పాటలు పాడుచుండగా ప్రభువు మాట్లాడి రక్షించి సేవలో వాడుకుంటున్నారు. దేవునికే మహిమ – బ్రదర్ రవి శంకర్ గారు, విశాఖ నగర్.

22. క్రీస్తు వ్యతిరేకులుగా ఉన్న తల్లిదండ్రుల వద్ద బాధలలో లేమిలో పెరిగాను. నాబాల్యంలో నాన్న మరణం బాధించింది. అమ్మ కష్టపడి నా వివాహం చేయగా భర్త చెడు

వ్యసనాలతో బాధించగా క్రీస్తును కనుగొన్నాను. కన్నీటి ప్రార్థనలో నా భర్తను రక్షించి సేవకు పిలిచి దీవించారు. – సిస్టర్. గ్లోరి గారు, హైదరాబాద్.

23. గజ దొంగల కుటుంబంలో జన్మించిన నేను క్రీస్తును కనుగొన్నాను. స్టువర్టుపురం నేడు సువార్త పురంగా మారుటకు అనేక విశ్వాసుల కన్నీటి ప్రార్థనలే గనుక క్రీస్తు నన్ను మార్చి సేవలో నిలిపారు. – బ్రదర్. ఇశ్రాయేలు గారు, స్టువర్టుపురం.

24. తల్లి ప్రార్థన ద్వారా క్రీస్తు నన్ను సేవకు పిలిచారు. నా తండ్రి పాము కరిచి మరణించే వేళలో నా తల్లి క్రీస్తును ప్రార్థించగా బ్రతికాడు. నన్ను దేవుని సేవ కొరకు ఆయన స్వరంతో మాట్లాడి సేవాభారమిచ్చిన క్రీస్తు స్తుతిపాత్రుడు. – బ్రదర్ పి. జీవరత్నం గారు, తెనాలి.

25. క్రీస్తు తెలియని కుటుంబంలో జన్మించాను, చెడు సహవాసంలో అశాంతిలో ఉండగా క్రైస్తవ స్నేహితుడు క్రీస్తును గురించి తెలిపి చర్చికి నడిపించాడు. ఆత్మహత్య ప్రయత్నంలో దర్శించి రక్షించి సేవలో నిలిపారు. నేడు పాస్టరుగా దీవించారు. బ్రదర్. పీటరు గారు, మార్కాపురం.

26. నన్ను ప్రేమించిన రక్షకుడు క్రీస్తు మంచి తల్లిదండ్రుల పెంపకంలో క్రీస్తునందు బైబిలు జ్ఞానమిచ్చి దేవుని కృపలో సంఘూరాధన శక్తితో నేను డి.యస్.పి.పదవిని పొంది క్రీస్తును మహిమపరుస్తున్నాను. – సిస్టర్. జెస్సీ ప్రశాంతి గారు, గుంటూరు రూరల్ డి.జి.పి

27. సర్వం సృష్టించిన ఏకైక దేవుడు ప్రతి హృదయాలోచనలను గ్రహించునని నా భర్తకు కనపర్చుకొని నేనే మార్గం, సత్యం, జీవమని వివరించారు. క్రీస్తు నాకు రక్షకుడు అని వెంబడించగా ఇద్దరము క్రీస్తుకు సాక్షులుగా జీవిస్తున్నాము. – శ్రీమతి సుజాత కమలాకర్ గారు, హైదరాబాద్.

28. హిందూ సాంప్రదాయంలో బాల్యం గడిపిన నేను మా తల్లి క్రీస్తును నమ్మి వెంబడించగా నేను ఆదివారం ఆరాధనకు ఆచారంగా వెళ్ళినను నా కుమార్తె లారి కింద పడి మరణించగా క్రీస్తు నన్ను రక్షించి ఆదరించారు బలమైన సాక్షిగా నిలిపారు. క్రీస్తే నిజం ఆదరణ రక్షకుడు. – సిస్టర్ హావీలా గారు, రాజమండ్రి.

29. సినీరంగంలో కళాకారులు క్రీస్తును రక్షకునిగా అంగీకరించుటకు ప్రముఖ పాత్ర వహించుటకు నేను ప్రయాసపడుటకు కారణం మా తల్లి అక్క క్రీస్తును నమ్ముటయే. ఎందరో సిని కళాకారులకు బైబిళ్లు పంచుట బాప్తిస్మమిచ్చి విశ్వాసులుగా మార్చు ధన్యతనిస్తున్నారు. – సిస్టర్ స్వర్ణలత గారు, రాజమండ్రి.



30. నాగరికత తెలియని కుటుంబంలో పుట్టాను పందిని కోరే దేవతను పూజలు చేసేవాడిని. ఆత్మ ఎక్కడికి వెళ్తుంది నిజ దేవుడు ఎవరని ప్రార్థించగా క్రీస్తు కనబడి రక్షించారు, సేవకు పిలిచారు, ఆయన సేవలో వాడబడుతున్నాను. – బ్రదర్ భాగ్యరాజు గారు, మైవిట్నెస్ టి.వి.

31. సినీ నటుడు సూర్యగారి అద్భుత సాక్ష్యం లెమ్ము తేజరిల్లుము అనే సంస్థవారి యూట్యూబు నుండి సేకరించబడింది. ఫోన్‌లేదు విలువైన సాక్ష్యం. బ్రదర్ సూర్య గారు.

32. క్రీస్తు తెలియని జీవితంలో ఎన్నో పాపాలు చేసి తప్పించుకొని తిరిగిననూ ఒక క్రైస్తవుని ప్రేమ, ఆయన నడిపించిన మందిరంలో పశ్చాత్తాపపడి రక్షణానుభవం పొంది హెబ్రోను సహవాసంలో ఆత్మీయంగా బలపడి క్రీస్తు సేవలో వాడబడుతున్నాను. బ్రదర్ విజయ్ జూపాక గారు, వారణాసి, పరకాల.

33. క్రైస్తవ కుటుంబంలో పుట్టాను నాన్న దైవసేవకుడైననూ వారిని మోసం చేస్తూ దురభ్యాసాలకులోనయ్యాను, సినిమా పిచ్చితో జీవితాన్ని డబ్బును వ్యర్థం చేసాను, ఆత్మహత్య ప్రయత్నంలో దేవుడు సేవకు పిలిచారు, దేవుని సేవ చేస్తు దేవుని ఘనపరుస్తున్నాను. – బ్రదర్ అభినయ్ గారు, కడప.

34. నా జన్మ వికారముగా వింతగా అనేకులకు ఆశ్చర్యం కల్గించగా నా తల్లి గొప్ప విశ్వాసంతో ప్రార్థించి నన్ను రక్షణలోనికి నడిపించింది. బైబిలు కోర్సు చదివి వివాహం ద్వారా దీవించి సేవలో ఉంచారు. బ్రదర్ జే. ప్రకాష్ గారు, విజయవాడ.

35. క్రీస్తు సజీవుడు అని గుర్తించక హిందూ సాంప్రదాయంలో జీవించిన నేను దుఃఖంలో నిరాశలో ఉండగా పాట ద్వారా క్రీస్తును నమ్మి రక్షణ పొంది అద్భుత దర్శనాలు ద్వారా నేను నాకుటుంబం క్రీస్తును సేవిస్తున్నాము. – సిస్టరు గౌరినాయుడు గారు విజయనగరము

36. అన్య కుటుంబంలో జన్మించాను క్రైస్తవులను క్రీస్తును ద్వేషించాను, నాన్నకు కుష్టు వ్యాధి సోకినపుడు ఎంతో దుఃఖంలో ఉండగా ఎందరో దేవుళ్ళ పూజించాము. క్రీస్తును ఆశ్రయించి ప్రార్థన చేయగా నాన్నకు స్వస్థత లభించింది. మా కుటుంబమంతా క్రీస్తుకు సాక్షులుగా ఉన్నాము. –బ్రదర్,పాల్‌రావుగారు, మద్రాసు

37. క్రీస్తును క్రైస్తవులను ద్వేషించాను. హిందూ సంప్రదాయాలలో పెరిగాను, వ్యసనాలకు గురై అనారోగ్యం పాలవ్వగా క్రైస్తవుల ప్రార్థన ద్వారా స్వస్థత పొంది ప్రభువు సేవలో కొనసాగుతున్నాను. – బ్రదర్. సామ్యుల్ గారు, మద్రాసు

38. క్రీస్తు తెలియని హైందవ కుటుంబంలో జన్మించాను. బాల్యంలో తండ్రిని కోల్పోయాను దుష్ట శక్తులు మా కుటుంబంపై దాడి చేయగా క్రీస్తు విశ్వాసుల ప్రార్థనల ద్వారా గొప్ప రక్షణ విడుదల పొందాను. ప్రభువు స్వరమునకు లోబడి సేవలో దర్శనాల ద్వారా జీవిస్తున్నాను. సిస్టర్, రేణుకా రాజ్, హైదరాబాద్

39. నామకార్థ కుటుంబంలో జన్మించి నాస్తికుడనై దేవుని దూషించాను, అన్నయ్య దైవసేవకుని ప్రోత్సాహంతో ఆరాధనలో పాల్గొనగా క్రీస్తు స్వరంతో మాట్లాడి నన్ను దీవించి కుటుంబంతో సంపూర్ణ సేవలో నిలిపారు. – పాస్టర్ యోహాను గారు, హైదరాబాద్.

40. బాల్యం నుండి క్రీస్తును ఎరుగని స్థితిలో విగ్రహాలను పూజించేవారము వివాహం తరువాత అమెరికా వెళ్ళినా 3 నెలల తరువాత అగ్ని ప్రమాదం నుండి దేవుడు రక్షించాడు క్రైస్తవ దంపతులు క్రీస్తు ప్రేమను తెలిపారు. కీళ్ళ వాతం నుండి స్వస్థ పరచి రక్షించి విశ్వాసిగా మార్చారు. – సిస్టర్ సుభాషిణి గారు, అమెరికా.

41. మంచి క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. భక్తి గల విశ్వాసితో వివాహం జరిగింది. బిడ్డలకై వేచియున్న వేళలో భయంకర కాన్సరు చికిత్స నన్ను కృంగదీసింది. నా భర్త సహకారం ప్రేమతో పాస్టరుగారు మంచి స్నేహితుల సహకారంతో కాన్సరును జయించి క్రీస్తుకు సాక్షిగా జీవిస్తున్నాను. – సిస్టర్ సుశీల గారు, కాకినాడ.

42. విగ్రహారాధన చేయు కుటుంబంలో జన్మించాను. అక్క స్నేహితురాలి ద్వారా క్రైస్తవ మందిరానికి వెళ్ళి క్రీస్తు శక్తిని కనుగొన్నాను. సేవ చేయుటకు ఆశించి పిలుపు పొంది ఉన్నత విద్య చదివి దేవుని సేవలో సాక్షిగా జీవిస్తున్నాను. – సిస్టర్ దేవినేని నిర్మలా రజనీకాంత్ గారు, కుంచెనపల్లి.

43. చనిపోయిన నా భర్తను బ్రతికించిన దేవుడు యేసు ప్రభువు. నాపై చేతబడుల ప్రభావం తాకింది. మరణ బంధకాల నుండి క్రీస్తు నన్ను బ్రతికించారు. క్రీస్తు సజీవుడు మాట్లాడు దేవుడు. నమ్మిన విశ్వాసికి అండగా ఉండువాడు. క్రీస్తు సేవలో నిలిపి ఆత్మ జాలరిగా మార్చారు. – సిస్టర్ మేరి చిరంజీవి గారు, నిజామాబాద్.

44. హిందూ కుటుంబంలో పూజారుల వంశంలో జన్మించాను. క్రీస్తు ప్రేమను స్నేహితుల ద్వారా కనుగొన్నాను. భయంకర పేదరికం, వ్యాధి ద్వారా చాలా బాధలు అనుభవించాను. క్రీస్తు నన్ను దర్శించారు ఆయన సేవకు అంకితమయ్యాను. – బ్రదర్ మిఖాయేలు గారు, ఖమ్మం.

45. క్రీస్తు తెలియని కుటుంబంలో జన్మించాను. పూజలు వ్రతాలు శ్రద్ధగా చేసేవారం. ఇంటరులో ఉండగా దుష్టశక్తుల ప్రభావం వలన శ్రమల పాలయ్యాను. క్రీస్తు విశ్వాసుల సలహా మేరకు గుత్తి మందిరంలో విడుదల పొంది క్రీస్తు దర్శనం ద్వారా సాక్షిగా మారాను. – సిస్టర్ ఎలిషా రాణి గారు, క్రైస్తవ్యం మినిస్ట్రీస్.



46. అన్య దేవతలను ఆరాధించే కుటుంబంలో జన్మించాను. వివాహం తరువాత పుట్టిన కుమారునికి కాళ్ళు నడువలేని స్థితిలో ఉండగా క్రీస్తును నమ్మి రక్షణ పొందిన తరువాత నా బిడ్డకు స్వస్థత కలిగింది. ఆయనకు సాక్షిగా జీవిస్తున్నాను. – బ్రదర్ సత్యనారాయణ గారు, విశాఖపట్నం.

47. హిందూ కుటుంబంలో జన్మించాను పేదరికంలో పెరిగాను, చిన్న ఉద్యోగం చేసుకుంటూ తాగుడుకు బానిసనై పిచ్చివాడినయ్యాను. వైద్యం పనిచేయలేదు క్రీస్తు విశ్వాసుల ప్రార్థన ద్వారా రక్షణ పొందాను. దర్శనం ద్వారా నన్ను క్రీస్తు సేవలో ఉంచారు. ఆయనకు సాక్షిగా జీవిస్తున్నాను. – బ్రదర్ ఇస్సాకుగారు, కాకినాడ.

48. క్రీస్తును నమ్మని కుటుంబంలో జన్మించాను. నా తండ్రి విశ్వాసి పాడిన పాట ద్వారా రక్షణ పొందగా మా తల్లి నమ్మి క్రైస్తవ పద్ధతిలో పెంచారు. నాతోబుట్టువులు చనిపోగా ముగ్గురం బ్రతికాము. క్రీస్తు రక్షించగాసేవకు సమర్పించుకున్నాను. – బ్రదర్ జోనాథాన్ గారు, మార్కాపురం.

49. క్రీస్తును ఎరుగక హిందువుగా జీవించాను. వ్యసనమునకు లోనై హత్య చేసాను నాతో పాటు తోబుట్టువులు కూడ యావజ్జీవ కారాగార శిక్షకు గురయ్యారు. జైలులో తోటి ఖైది నన్ను క్రీస్తు చెంతకు నడిపించగా దైవజనుడు ఆదరించారు. జైలు శిక్షను తొలగించి క్రీస్తు సేవకునిగా మార్చాడు.– బ్రదర్ జయరాజు గారు, నతానియేలు గారి సంఘం.

50. యవ్వనంలో బాధ్యతలు లేకుండా జీవించాను. తల్లిదండ్రుల ప్రోత్సాహం ప్రార్థన ఫలితంగా క్రీస్తును అంగీకరించాను. ఒక భక్తుని పాట ద్వారా ఆత్మీయ అనుభవాలు పొంది ప్రముఖ గాయకునిగా పాటల రచయితగా, ఆత్మ జాలరిగా నన్ను దీవించారు. నేను నా కుంటుంబం యెహోవాను సేవిస్తున్నాము. – బ్రదర్ లూకా కుమార్ గారు, కోదాడ, తెలంగాణ.

51. క్రీస్తును ఎరుగని అన్య కుటుంబంలో జన్మించాను. నాన్న అకాల మరణం వలన అమ్మ ప్రేమతో పెరిగాను. అమ్మ ద్వారా పూజలు విపరీతంగా చేసేదాన్ని ప్రభువే రక్షించారు. కుక్కరు పేలి బాధలో ఉండగా ప్రభువు దర్శించి స్వస్థత నిచ్చి దీవించారు. నా భర్త భక్తి ప్రేమ, సహనం ద్వారా నేడు సంపూర్ణంగా సేవలో నిలిపాడు. – సిస్టర్ లుదియా పాల్ గారు, విశాఖ పట్నం.

52. భక్తి గల తల్లిదండ్రుల పెంపకంలో 14వ యేట రక్షణానుభవం పొంది ఉపవాసం ద్వారా ఆత్మభిషేకం పొంది ప్రత్యేక తలాంతు ద్వారా గొప్ప పాట రచించి గుర్తింపు పొందాను. క్రైస్తవుని వివాహం చేసుకొని సేవకు సమర్పించుకొని ఆత్మల జాలరులుగా ఉన్నాము. – సిస్టర్ పెర్సి థెరిస్సా గారు, సికింద్రాబాద్.

# క్రీస్తు ప్రేమకు సాక్షులు - సాక్షుల పరిచయం

1. **డాక్టర్ గఫూర్ షేక్ గారు, రాజమండ్రి : 8309220322**

డాక్టర్ గఫూర్ షేక్ గారు ఒక ముస్లిము కుటుంబములో జన్మించారు. నాన్నగారు ప్రముఖ వైద్యులు. ఇంటరు చదివే రోజుల్లో క్రీస్తును తెలుసుకోగల్గారు. యింట్లో వ్యతిరేకత ఎదుర్కొన్నారు. జీవము గల వాక్యాన్ని నమ్మి క్రీస్తును వెంబడించారు. సమస్తము పరిశీలించి మేలైనది చేపట్టారు. అమ్మగారి అస్వస్థతలో ఆయన ప్రార్థన ఫలించి స్వస్థత లభించగా ఆమె నమ్మారు. అక్క అస్వస్థత బాధించగా ప్రార్థన ద్వారా బాగయింది. పి.జి. ఉన్నత విద్య అభ్యసించారు. తిరిగి ముస్లింగా మారాలన్న నిర్ణయం ఎదురైంది. భార్య, బిడ్డలతో ఫ్లాట్‌ఫారం పాలయ్యి శ్రమ పడ్డారు. రక్షణ బాప్తీస్మం పొంది నేడు పాస్టర్ల ఎక్జిక్యూటివ్‌గాను ఫెలోషిప్ కో ఆర్డినేటర్‌గా దేశవ్యాప్తంగా ముస్లిము జనాంగానికి సెక్రటరీగా నుంటూ, ముఖ్యంగా గొప్ప సాక్షిగా ఆత్మ జాలరిగా ప్రభుని సేవిస్తున్నారు.

2. **బ్రదర్ షాలేము రాజు గారు, చిలకలూరిపేట : 9466534389**

విగ్రహారాధనలో పూర్తిగా లీనమై అష్ట కష్టాలనెదుర్కొని సమస్తము కోల్పోయారు. గణనీయమగు గొప్ప సేవకునిగా చిలకలూరిపేటలోను పలు ప్రాంతాలలో ఆత్మల సంపాదనలో బ్రదర్ షాలేము రాజు గారు సదా అవిరామముగా సేవలో నిమగ్నమగుచున్నారు. గతంలో చేతబడి వాస్తు ప్రభావంతో సర్వం కోల్పోగా ప్రభువు దర్శనం అభయం పొందారు. 2 రాజులు 20:5 “దేవుడు నీ కన్నీళ్ళు చూచి బాగు చేసారు”. శ్రావ్యంగా పాడుట గొప్పగా సందేశాలిచ్చుట ద్వారా చాల గొప్పగా దేవుని సేవ చేస్తున్నారు.

3. **జోసెఫ్ మోజెస్ గారు, : 9441924164**

బాల్యములో తల్లి ప్రార్థనా ఫలితంగా ఏడవ నెలలో జన్మించిన సందర్భంలో ప్రాణాపాయంలో తల్లి జోసెఫ్ మోజస్ గారు సేవకు సమర్పించారు. నాన్న పోలీస్ డిపార్ట్‌మెంటులో ఉండేవారు. బాల్యంలో బందరులో గంటా ఏబెల్ గారి పరిచర్యలో క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. యవ్వనంలో శోధనలు



తప్పలేదు తప్పించబడ్డారు. మోటారు ప్రమాదములో ప్రభువు ఆయనను రక్షించారు. గాస్పెల్ టార్చ్ చారిటబుల్ సేవలు కొనసాగిస్తూ అరుకులోయలో ట్రయిబెల్స్ సేవలో నిమగ్నమయ్యారు. భార్య, బిడ్డలు గొప్ప సహకారులుగా నుండి ఘనమైన సేవ చేస్తున్నారు.

4. **పాస్టర్ మోజెస్ కొల్లిపర గారు, నర్సాపురం : 8309220322**

విగ్రహారాధికుల కుటుంబంలో జన్మించారు. బాల్యంలో వింతైన మచ్చ బాధించింది. క్రైస్తవులను ఎగతాళి చేసేవారు. అనుమానం వల్ల అంటరాని వ్యాధి అని మరణించదలిచారు. ఆయన అమ్మ ఎవరో క్రీస్తును నమ్ముకో అన్న మాటతో ప్రార్థించగా దర్శనమిచ్చి వెలుగు నింపి స్వస్థత నిచ్చారు. క్రీస్తును నమ్మారు. వాగ్దానమిచ్చారు. బాప్తీస్మం తీసికొని ఎన్నో లోటులు ఎదుర్కొని సేవ ఆరంభించి దేశ విదేశాలలో ఆత్మజాలరిగా పని చేసారు.

5. **శ్రీమతి కల్పనా సిస్టర్ గారు, పెనుమాక : 9448969057, 9480185022**

నామకార్థ కుటుంబంలో జన్మించారు. క్రీస్తు వెదకి రక్షించు గొప్ప వరాలనిచ్చి అంచెలంచెలుగా గొప్ప స్వస్థతా వరముతో పాటు దురాత్మలపై జయమునిచ్చి అనేక ప్రాంతాలలో గణనీయ సేవలు చేయు ధన్యతనిచ్చారు. నీవు నా కుమార్తెవు నీవు నా సేవ చేయాలనే మెల్లని స్వరం విన్నారు. దేవుడు వాడుకొను పాత్రగా నుండుటకు వినయవిధేయతలతో పాటు అందుబాటులో నుండాలని తెలిసికొని సేవలో సాగిపోతూ అనేకుల ఆత్మల కాపరిగా నున్నారు.

6. **శ్రీ సాల్మన్ రాజు గారు, సూర్యాపేట : 8184835617**

డాక్టర్ సాల్మన్ రాజుగారిని ఎన్నికలేని గతం నుండి ప్రభువు గణనీయ సేవలో నిలిపి దీవించారు. క్రీస్తును ఎరుగని కుటుంబంలో జన్మించినను అనారోగ్యములలో స్వస్థతనిచ్చే క్రీస్తుతో పరిచయము వల్ల క్రీస్తును విశ్వసించారు. హన్నా వలె ప్రార్థించి సాల్మన్‌గారిని వారి తల్లి పొందారు. పరంజ్యోతి అమ్మగారు దైవజనురాలి సంరక్షణలో పెరిగారు. నిర్లక్ష్య జీవితం జీవించగా విశ్వాసుల హెచ్చరికలతో బాప్తీస్మము ముందు పశ్చాత్తాప ప్రార్థన రక్షణ ద్వారా నిజమైన ఆనందం పొందారు. అందమైన గాయనీత్రయం దేవుడు వరంగా యిచ్చారు.

తెలియకుండ మా పిల్లలను కూడ సండే స్కూలుకు పంపేది. ఆదివారము రోజున నేను నా స్నేహితులతో కలిసి లోక సంబంధమైన ఆనందంలో తేలియాడుతుంటే తాను, పిల్లలు చర్చికి వెళ్ళి సాయంత్రం నేను ఇంటికి వచ్చు సమయానికి ఇంట్లో వుండేవారు.

నేను విజయవాడలో ఆటో ఫైనాన్సు వ్యాపారము (Auto Finance) చేసేవాడిని. నా మిత్రులంతా సంపన్నులే. డబ్బు చాలా ఎక్కువగా వుండుట వలన విలాసవంతమైన జీవితానికి అలవాటుపడి డబ్బు విచ్చలవిడిగా ఖర్చు పెట్టేవాడిని. మాకు ఒక జీపు రెండు కార్లు వుండేవి. నా భార్య ప్రార్ధనలు దేవుడు వినేవాడు. మా ఇంట్లో దేవుడు అనేక అద్భుతాలు చేసినప్పటికి మొండిగ వాటిని ప్రక్కకు నెట్టేవాడిని. నేను చాలా మొండివాడిని. కోపిష్టిని. ఒకమాట నన్ను ఎవరన్నా అంటే నాలుగు మాటలు అనేవాడిని. ఇలా కొంతకాలం జరిగింది. నాకు అనేకమైన జబ్బులు వచ్చినాయి. నా భార్య, విశ్వాసులు నా కొరకు ప్రార్ధించినప్పుడు దేవుడు నన్ను స్వస్థపరచాడు.

ఒక క్రిస్మస్ సమయములో మా పిల్లలు క్రిస్మస్ కల్చరల్ ప్రోగ్రాము (Cultural Programmes)లలో వున్నారు. ఆ ప్రోగ్రాములకు వచ్చి చూడమని మా పిల్లలు అడిగారు. (పేకాడటం, త్రాగడం, సినిమాలు చూడడం మొదలగునవి) మాన్పినట్లైతే అప్పుడు నమ్ముతా అని నా భార్యతో అన్నాను. నేను ఆ (Programmes) కు వెళ్ళాను. అక్కడ ప్రార్ధన చేసికున్నాను. ఏమనంటే, "యేసు నిజముగ దేవుడవు అయితే నాకున్న వ్యసనాలలో (త్రాగడం, పేకాట ఆడడం. మొదలగునవి) ఏ ఒక్కటి కూడా నేను సొంతగా మానను, నీవే వాటిని నాకు లేకుండ దూరం చేయాలి. అలా చేయలేకపోతే నీలో ఏ ప్రత్యేకత లేదు. నీవు కూడ దేవుళ్ళ లాంటి వాడివే అవుతావు," అని ప్రార్ధించాను. అద్భుతం! ఆశ్చర్యం! తరువాతి రోజు నుండి నా మనస్సు ఏ వ్యసనము మీదకు పోలేదు. సిగరెట్ తాగాలని ప్రయత్నము చేశాను. అంటే నాకు అసహ్యమేసింది. యేసు ప్రభువు దేవుడు కాదని నిరూపించుటకు నేను నా వ్యసనాలలో ఏదో ఒకటి చేయాలని స్థిర సంకల్పము కలిగియున్నాను. అంతేకాదు నేను ఆ విధంగ చేసినట్లైతే నా భార్య నన్ను చర్చికి రమ్మని అడగదు. చర్చికి వెళ్ళకుండ ఉండడమే నా ధ్యేయం. కారణం మాకులస్తులు నన్ను వెలివేస్తారు. ఎగతాళి చేస్తారు.

త్రాగడానికని బార్ దగ్గరకు వెళ్ళాను. కాని లోపలకు వెళ్ళలేకపోయాను. సినిమాకు వెళ్ళాలని ప్రయత్నం చేశాను. థియేటర్లో టికెట్ తీసికొనే సమయానికి మనస్కరించక బయటకు వెళ్ళిపోయాను, పేకాట ఆడదామని స్నేహితులతో కూర్చున్నాను, కాని ఆడుటకు మనస్సు లేక అక్కడ నుండి లేచిపోయాను. ఇదంతా యేసు ప్రభువు వలననే జరుగుతుందనే నమ్మకము కుదిరింది. దేవునికే మహిమ కలుగును గాక! నా వ్యసనాలనుండి దేవుడు నన్ను విడిపించాడు. దేవునికి నేను పెట్టిన షరతు (కండీషన్) కూడ అదే! ఈ దేవుడే నిజమైన దేవుడు. నా వ్యసనాలు అన్నీ నేను మానినప్పటికి ఈ విషయాలు నా భార్యతో చెప్పలేదు. దానికి కారణము, "ఇదంతా యేసు ప్రభువు వలననే జరిగింది" అని చెప్పి నన్ను చర్చికి రమ్మని బలవంతం చేస్తుంది.

యిదిలా వుండగ, ఒకసారి నా స్నేహితులు, బంధువులతో కలసి కాశ్మీరు టూర్‌కు వెళ్ళాము. ఆ టూర్ నా భార్యకు ఇష్టములేదు. నేను బలవంతముచేయగా ఒక షరతుమీద (Condition) వస్తానంది. అదేమంటే, "తనను హిందూ గుడులకు తీసికొని వెళ్లవద్దని." గత్యంతరం లేక అందుకు అంగీకరించాను. ఒక దర్శనము ద్వారా నా భార్యతో ఒక "గొప్ప తుఫాను రాబోతుందని హెచ్చరించాడు. కాశ్మీరులో నా మిత్రులంతా వివిధ వస్తువులు కొన్నారు. కాని భార్య నన్ను ఏమి కొననివ్వలేదు, కారణము ప్రభువు చేసిన "తుఫాను", అను హెచ్చరిక. విమానములో ఢిల్లీ వచ్చాము. అక్కడ వివిధ ప్రాంతాలు చూచి తమిళనాడు ఎక్స్ ప్రెస్ (Express) లో విజయవాడ బయలు దేరాము. మధ్యాహ్న భోజన సమయానికి అందరికి ప్యాకెట్లు (Packets) వచ్చినవి కాని మేము తీసికోబోయే సమయానికి ఒక్కటి కూడ లేదు. ఇద్దరము ఆకలి బాధకు తట్టుకోలేకుండ వున్నాము. ఆహారము లేనందుకు భార్య దేవుని స్తుతించింది. మధ్యాహ్నం ఒంటి గంట దాటింది. ట్రైన్ నాగపూర్

దాటి ఒక బ్రిడ్జి మీదుగా వెళ్తుంది. మాతోటి ప్రయాణికులు భోజనముచేసి అలసట వలన నిద్రపోతున్నారు. కాని నాకు, నా భార్యకు, ఆకలి వలన నిద్రపట్టలేదు. అప్పుడు ఒక గొప్ప శబ్దము వచ్చింది. ఏమి జరుగుతుందో అర్థంకాలేదు. మా బంధువులు స్నేహితులు కొనుక్కున్న సామానంత పై నుండి క్రిందకు పడింది. వారు కూర వారు కూడ పడిపోయారు. వారు కొన్ని వారిమీద పడింది.

ఆ సమయంలో ఎదుటి వారు, మా ప్రక్కలవాళ్ళు కొందరు చనిపోయారు. అనేకులు తీవ్రంగ గాయపడ్డారు. కాని నా భార్య ప్రార్థనల ఫలితంగ నేను నా భార్య ఆమె సహోదరునికి ఏ గాయము కాలేదు. దేవుడు మమ్ము ప్రాణాపాయమునుండి కాపాడాడు. దేవునికి స్తోత్రం మహిమ కలుగునుగాక! ఈ ప్రమాదం గురించే దేవుడు ఆమెతో "తుఫాను" అని హెచ్చరించాడు. మేము మేల్కొని ఉండడానికే దేవుడు మాకు ఆహారము అందకుండ చేశాడు. నా భార్య ప్రార్థనల ద్వారా దేవుడు అనేకమైన అద్భుతక్రియలు చేస్తున్నప్పటికి మా సమాజానికి దడిసి నేను మారలేదు. ఆమెను అపహాస్యము చేసేవాడిని. ఆమె బొట్టు పెట్టుకోకుండా కనబడితే ఎక్కడలేని కోపము వచ్చేది. నిందించేవాడిని. అప్పుడు నా కుమారుడు సతీష్‌కు ఎపెడిసైటిస్ ఆపరేషను చేయడం వలన హాస్పిటల్‌లో వున్నాడు. ఆసమయంలోనే గాస్పెల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా కూడికలు జరుగుచున్నవి. అది 5వ రోజు, చివరిరోజు. ఈ రోజు దేవుడు నాతో మాట్లాడకపోతే, "దేవుడు మాట్లాడటం అబద్ధమని, రక్షణ అనునదే లేదని నేను భావిస్తాను," అని నేను భావించి, నా కొరకు ప్రార్థించే వారితో కూడ ఈ విషయమే చెప్పాను. నేను కూడ భారముతో ప్రార్థన చేశాను. నేను భారముగా ప్రార్థన చేస్తుంటే దేవుడన్నాడు, "మూడు నెలలు హాస్పిటల్ చుట్టూ తిరుగుతున్నావు మూడు రోజులు నాతో గడపలేవా?" అని పలికాడు. నా దేవుడు నాతో మాట్లాడాడు. నా పాపాల నిమిత్తమై పశ్చాత్తాప పడి ఏడ్చాను. ఇదే నా రక్షణ దినము.

నేను కూడ ప్రార్థన చేయడం అలవాటు చేసికొన్నాను. నేను కూడ గాస్పెల్ అసోసియేషన్ చర్చికి నా భార్యా, పిల్లలతో వెళ్ళడం ప్రారంభించాను. కాని బైబిల్ నా చేతిలో వుంటే స్నేహితులు ఎక్కడ చూస్తారో అని భయపడే వాడిని. చర్చిలో చివరిలో కూర్చొనే వాడిని. ఒక ముసుగులో (వేషధారణ) (hypocracy)లో వుండేవాడిని.

నేను బాప్తిస్మము తీసికోలేదు. వాస్తవానికి బాప్తిస్మము తీసికోవడానికి నాకు ఇష్టము లేదు. అందుకు కారణము నేను నా బంధువులందరికి దూరమవుతాను. వారెవరూ ప్రభువును ఎరిగిన వారు కాదు. విశ్వాసులు, సేవకులు నన్ను బాప్తీస్మము తీసికోమని మొహమాట పెట్టుచున్నారు. అప్పుడు వారితో, "దేవుడు వాక్యం ద్వారా నాతో మాట్లాడినట్లైతే బాప్తీస్మము తిసికొంటాను," అని చెప్పాను. అందుకు వారు, "మీరు ప్రార్థన చేసికోండి దేవుడు మాట్లాడతాడు. మేమూ మీకొరకు ప్రార్థన చేస్తాము", అని అన్నారు. కొన్ని రోజులకు ఒక భయంకరమైన స్కూటర్ ప్రమాదము (Accident) నుండి, మరణము నుండి దేవుడు నన్ను కాపాడాడు. ఆ రోజు బుధవారము, గాస్పెల్ హాల్ చర్చికి వెళ్ళాను. వాక్యం ద్వారా దేవుడు నాతో మాట్లాడాడు.

నీవు చనిపోతే ఎక్కడకు వెళతావు? పరలోకానికి వెళ్ళే అర్హత నీకు వుందా?" అని మాట్లాడాడు. నాకు భయం వేసింది. పాష్టర్ జస్వంతరావు గారితో నేను బాప్తిస్మము తీసికుంటానని చెప్పాను. కొందరు విశ్వాసుల ఎంతో చర్చ తరువాత మరుసటి రోజు అనగా గురువారము దైవ సేవకులు, కొందరు విశ్వాసుల సమక్షంలో పాష్టర్ జస్వంతరావు అయ్యగారు నాకు బాప్తీస్మము ఇచ్చారు.

ఆ తరువాత మేము విజయవాడ స్టెల్లా కాలేజి ప్రక్కన వున్న కె.పి. నగర్‌లో ఒక ఇల్లు కొన్నాము. అందులోకి ప్రార్థనాపూర్వకంగా ప్రవేశించాము. నేను చేస్తున్న ఫైనాన్సు వ్యాపారం, షేర్‌ల వ్యాపారము దెబ్బతినబోతుందని దేవుడు నా భార్యకు ముందుగానే తెలియజేశాడు. ఈ ఆమె చెప్పిన మాటలు

నమ్మక హేళన చేశాను. ఆ సంవత్సరము షేర్ల వ్యాపారము కుప్ప కూలిపోయింది. నేను ఎప్పుడూ కోలుకోలేనంత నష్టం వచ్చింది. ఎంతో సంపద కలిగిన నేను అప్పులపాలైనాను. ఆస్తి హారతి కర్పూరంలా కరిగిపోయింది. ఇల్లుకూడ అమ్మివేశాను. ఎంతో దుఃఖము, ఎంతో వేదన. ఈ యేసును నమ్ముకొనుట వలనే మేము బికారులమైనామని మా బంధువులు, స్నేహితులు నిందించారు. అయితే నేను మాత్రం దానికి ఒప్పుకొనేవాడిని కాదు. ఇదంతా నా అవిధేయత వలన జరిగింది.

దేవుడు మాకు దర్శనము ద్వార చూపించిన దానిని బట్టి నరుకుళ్ళపాడులో మా చావడిలో సంఘాన్ని స్థాపించాము. పాస్టర్ నాగేశ్వరరావు గారు అను గొప్పదైవ సేవకులు ఎంతో కృషిచేసి సంఘాన్ని నడిపించి దానిని బహుగా అభివృద్ధి పరచారు. అనేకులు ప్రభువును అంగీకరించి రక్షించబడ్డారు. మేము మాత్రము విజయవాడలోనే వున్నాము. కాని పాస్టర్ నాగేశ్వరరావు గారి బలవంతమును బట్టి మాకు ఉన్న దర్శనాన్ని బట్టి మేము నరుకుళ్ళపాడు తిరిగి వచ్చాము. మా కులస్తులు నేను వస్తుంటే, "హల్లెలూయగాడు వస్తున్నాడురా," అని హేళన చేసేవారు. సంఘాన్ని అభివృద్ధి పరచాలనేదే మా ధ్యేయం. ఈ సంఘము ద్వారా మాలాంటి అనేక అన్యులు రక్షించబడాలి. ఈ సంఘము కులాలకు, ధనిక పేద అనే తార తమ్యము లేనటువంటిదిగ వుండాలి. ఇది ప్రభువు సంఘంగ వుండాలనేదే మా ప్రార్థన.

మేము ప్రారంభించిన సంఘం పేరు "హెూలీ గాస్పిల్ చర్చ్" (Holy Gospel Church). ఈ చర్చిని దేవుడు అంచెలంచెలుగ అభివృద్ధి పరచాడు. దైవ సేవకులు పాస్టర్ నాగేశ్వరరావుగారు మరణించారు. అయితే అనేక ప్రార్థన పరులైన దైవ సేవకులు ఈ సంఘాన్ని నడిపించారు, నడిపిస్తున్నారు. అదే సమయంలో నాకు బైపాస్ ఆపరేషన్ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. నా దగ్గర ఆపరేషనకు అవసరమైనంత డబ్బు లేదు సరికదా, కనీస అవసరతలకు కూడా డబ్బు లేదు. అటువంటి సమయంలో అద్భుతమైన రీతిగా నా పెద్ద కుమారుడు సతీష్ ఛత్తీష్‌గడ్‌లో డాక్టరుగా నియమించ బడినపుడు, తన యాజమాన్యం ఎంతో మంచి ట్రీట్మెంట్ను అపోలో హాస్పిటల్ ద్వారా నాకు అందించారు. నా ఆపరేషన్‌కు అయిన ఖర్చు మొత్తం వారే భరించారు. నేనున్న ఆర్థిక పరిస్థితిని బట్టి ఇటువంటి ట్రీట్మెంట్ను నేను పొందడం అసాధ్యం. అయితే దేవుని మహా కృప వలన నేను ఉచితంగానే మంచి ట్రీట్మెంట్ను పొంది ఆపరేషన్ అయిన ఒక నెలలోనే మామూలు మనిషిగా మంచి ఆరోగ్యవంతునిగా తయారయ్యాను. దేవునికి కృతజ్ఞతలు. ఇంత గొప్ప క్రియ నా పట్ల చేసిన దేవునికి ఒక చక్కటి మందిరం కట్టించాలి అని బలంగా నిశ్చయించుకున్నాను.

యేసు ప్రభువును అంగీకరించుట వలన ఏ గ్రామములో అయితే మేము సమస్తము కోల్పోయామో, ఏ గ్రామములో అయితే బహుగా అవమానాలు పొందామో, వేదనలకు గురి చేయబడ్డామో, అదే గ్రామములో దేవుడు ఒక పెద్ద చర్చిని అనుగ్రహించాడు. మేము నివాసముండుటకు ఒక పెద్ద బిల్డింగ్‌ను దేవుడు అనుగ్రహించాడు. యేసు ప్రభువుకే సమస్త మహిమ ఘనత కలుగునుగాక. –

ఇప్పుడు నా పెద్ద కుమారుడు యానంలో గవర్నమెంటు డాక్టరు పనిచేస్తున్నాడు. ఇక్కడ కూడ దేవుడు ఒక అద్భుతము చేశాడు. ఇండియా మొత్తము మీద రెండే పోస్టులు వున్నాయి. వాటిలో ఒకటి దేవుడు నా కుమారునికి ఎటువంటి లంచం, పలుకుపబడి లేకుండా అనుగ్రహించాడు. నా పెద్ద కుమారుడు డా. సతీష్, కోడలు శిరీషాలకు ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమారుడు జగదీష్, కోడలు బ్యూలాలకు ఒక కుమారుడు. దేవుడు వీరిద్దరికి ఉన్నత చదువులు ఇచ్చాడు. నా చిన్నకుమారుడు, కోడలు హైదరాబాదులో సాఫ్ట్ వేర్ ఇంజినీర్లుగ పనిచేస్తున్నారు. వారిరువురి కుటుంబాలు కూడ హెూలీగా స్పెల్ చర్చి (Holy Gospel Church) ని అభివృద్ధి పరచాలని, అనాధలకు, వృద్ధ స్త్రీలకు సహాయ సహకారాలు అందించి, ఒక అనాధ శరణాలయాన్ని (Orphanage) నడపాలని, వైద్య సహకారాలు (Medical Aid) అందించాలని భావిస్తున్నారు. అదే మా ఆకాంక్ష, దేవునికి మేము చేయు ప్రార్థన కూడ. సర్వశకి గల యేసుప్రభువు ఇవన్ని సమకూరుస్తాడని మా ప్రగాఢ విశ్వాసము. అందుకు

Bro. Jakki Devaraju Songs For copies, Please Contact: Bro. Jakkl. Devaraju at 9849010452(India) or Bro. Joo Sudhakar ot 440-876-7215(USA) Bro, Veerais Barat USA Photos Message at UECE 'Dooramariginal Song 'Devudokadunaadani Song 'Nee Jeevitham song Sri. Jakki Devaraju was born on 6th August 1938 in the bucolic and idyllic town of Dachepalli, Palnadu Taluk, Guntur District. His early education was in ULCM High School, Guntur. He graduated in Sdence from Andhra Christian College, Guntur in the year 1953-57. Later he acquired his Master's Degree in Education. In the year 1959 he was appointed as a Mathematics B.Ed Asst. in Lutheran High School, Rajahmundry and thus began a thirty seven year-long tryst with teaching. After a distinguished career as a teacher of high repute he retired from service in 1997. Interests:

He is a man of varied interests and music stands out to be his prime area of concem. His passion for music was engendered when he, as a young boy of eight, followed for quite a distance a street vendor of flutes, who was playing a lilting tune on one of his flutes, Subsequently he learned Karnatic on flute and mesmerized everyone with his artistry in playing the instrument His flair for music was not confined to just the flute. He developed extraordinary skill in playing the guitar and made everyone spellbound with his wizardry in playing the instrument. Being a versatile musician, he could also pass off as an accomplished keyboard player. He is a multifaceted man. He is an avid sports lover. He was the captain of his college team in Football. He represented Guntur town team in Hockey He was a notable gymnast and weightlifter in his heyday. On the whole he liked music and sports besides teaching. Life before Salvation: His life before salvation was typically worldly. He was a member of a cine orchestra and toured from place to place captivating people with his prowess in playing various musical instruments. He also participated actively in various sports tournaments. Over all he indulged in temporal pleasures with little or no restraint. Family Information: He was born in an orthodox Lutheran family. He was the youngest of the seven children in his family. His father, a strict martinet, was a teacher and his mother a loving housewife. He was later married to Murari Mary Angeline, a Secondary Grade Teacher in the year 1964. He has three children, two sons, Sunil Rocky and Christian Kanakaraju, and a daughter, Phoebe Ratna. His upbringing was typically Christian. In his early childhood, a strong foundation was laid in the Word of God and prayer. A memorable incident in his life was that of the Missionaries of God, who visited India at that time, putting their hand on his head and praying for him. He was just a five year old then. But as he entered his teenage the doorway for sin has also been opened. Another unforgettable incident in his life was at the age of 14 he used to weep inconsolably filled with remorse towards his wayward ways. As he grew up his heart had also hardened with age and he led a life of unrestricted freedom until he turned 30. But God's love for him has never changed. In the month of May, 1959 God awakened his conscience and the Spirit of God convicted him of his sinful life.

One day he repented of his sins and knelt down and prayed God to speak to him. He opened the Bible at random and began to read it expecting to hear the voice of God. He was reading Isaiah 54 and when he came to verse i0, he realized that God was speaking to him through that verse. God told him that his grace shall not depart from him as would his covenant of peace. The Word came to him by the illumination of the Spirit of God and he realized how gracious God has been towards him, an awful sinner and that was the tuming point of his life. From then on God gave him many spiritual experiences through the Word of God. God endued him with the gift of evangelism ever since. The Lord has used him for the past 46 years as an evangelistic teacher cum preacher. God also endowed him with the gift of composing and writing gospel songs and hymns. The Lord has allowed him to compose more than 150 songs and use them for his glory. In his humble ministry of evangelism, God gave him much fruit with regard to the salvation of souls. Association with UESI: He was introduced to the ministry of UESI in the year of 1970. Snce then he has served in UESI in all cadres in camps, confences and in seminars, God strengthened him much through his preaching. He received much by giving much to others. He is still serving God through UESI and through many other Independent churches across Andhra Pradesh Telangana, Uttar Prades Chattisgarh, Tamilnadu, Kerala, Karnataka, Maharashtra etc. In the year 1996 he visited by Graham Association in Amsterdam, Holland.

